ప్రజాజ్యోతి ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
సోమవారం | 4 | ఆగస్టు | 2025 | పేజీలు: 6



6

## జనహిత పాదయాత్రకు జన నీరాజనం



2

# జనహిత పాదయాత్ర సక్సెస్

- ఎఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ పాదయాత్ర
- పాల్గొన్న టిపిసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, ఎమ్మెల్యే భోజ్జు పటేల్
- వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు





### జిల్లా వ్యాప్తంగా

## 30 పోలీస్ యాక్ట్ అమలు

- ముందస్తు అనుమతి లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం
- ఆగస్ట్ 31 వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ 1861 నిబంధనలు
- ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు
- ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతత ను పెంపొందించేందుకు 31 ఆగస్టు 2025 వరకు, జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్

మిగతా 2లో..



# ఎందుకమ్మానన్ను ఈ గ్రామాల్లో కన్నావు...

## కనీసం మనుషులు నడవలేని

# దారమ్మ మనది

5

## 30 పోలీస్ యాక్ట్ అమలు

(మొదటి పేజీ తరువాయి)...

పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు,ధర్నాలు జరుపరాదు. నిషేదిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను మరియు జనసమూహం పోగు అవుట వంటివి నిషేధం. రాళ్ళను జమ చేయుట,ఆయుధాలు ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము.నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ యాక్ట్ 1861 కింద శిక్షార్హులు అవుతారని ఎస్పి పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చోడ మండల అధ్యక్షుడిని పరామర్శించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**ఇచ్చోడ రూరల్, ఆగస్టు 3 (ప్రజాజ్యోతి):**ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్ళెం నారాయణ రెడ్డి పై ఇటీవల కోతుల దాడి లో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఇచ్చోడ మండల కేంద్రం లో ఆయన నివాసం లో విశ్రాం తి తీసుకుంటున్న నారాయణ రెడ్డి ని తెలంగాణ కిసాన్ కాంగ్రె స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బో రంచు శ్రీకాంత్ రెడ్డి పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థిని అడిగి తెలుసు కున్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, మా జీ కో ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, రెండ్ల రాజన్న, యువజ న కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యద ర్శి నాగరాజు, ఎండి అఫ్సర్, ఎస్ కె రహీమ్ సమ్ము, సమీ ఉల్లఖాన్ తదితరులు ఉన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్‌కు సన్మానం

*సన్మాన సభకు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ బోత్ ఇంచార్జ్ ఆడే గజేందర్. సోయం బాపూరావు. మరియు చైర్మన్ కుటుంబ సభ్యులు*



**బజార్ హత్నూర్ ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్ లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన, డాక్టర్ మల్లెపూల నరసయ్యకు సన్మాన సభ సందర్భముగా మాజీ ఎంపీ, రాజ్ గొండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాబురావు, కాంగ్రెస్ పార్టీ బోత్ ఇంచార్జ ఆడే గజేందర్. మండల్ తాసిల్దార్ శ్యాంసుందర్.ఆర్ ఐ నూర్ సింగ్. రికార్డ్ అసిస్టెంట్ కరుణాకర్. మరియు ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యవతి కోటేష్. బూత్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోరెడ్డి నారాయణ. నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ జల్కే పాండురంగ్, సీనియర్ నాయకులు పెద్దకాపు శివుడు. ఆదివాసి పర్దాన్ సేవా సంఘం అధ్యక్షుడు , మరియు మత్స్య శాఖ ప్రధాన కార్యదర్శి ఉయిక సుదర్శన్, గిరిజన మత్స్య సహకార సంఘం మరియు తోటి సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి నైతం రమేష్, గిరిజన మత్స్య సహకార సంఘం డైరెక్టర్ పర్ధన్ సమాజ్ జిల్లా సలహా దారుడు వడ్డీ ఉత్తం, వీరందరూ కలిసి. నూతన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్యకు ఘనంగా పుష్ప గుచ్చం ఇచ్చుచు శాలువాలతో సత్కరించరు. సన్మాన సభకు వచ్చినటువంటి నాయకులకు కార్యకర్తలకు గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు, మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనహిత పాదయాత్ర సక్సెస్

**ఎఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ పాదయాత్ర**
**పాల్గొన్న టిపిసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,**
**మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, ఎమ్మెల్యే భోజ్జు పటేల్**
**వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు**



**ఖానాపూర్ ఆగస్టు 3 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఆదివారం జరిగిన ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ జనహిత పాదయాత్ర జన సందేహంలో సక్సెస్ అయింది టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు జూపల్లి కృష్ణారావు సీతక్క ఖానాపూర్ శాసనసభ్యులు వెడమ బొజ్జు పటేల్ డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు మాజీ మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి వేణుగోపాల చారి తో పాటు పరిశీలకులు రాంభూపాల్ వెంబడి రాజేశ్వర్ కంది శ్రీనివాసరెడ్డి పురాణం సతీష్ ఆత్రం సుగుణ పలువురు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకులు అసెంబ్లీ ఇన్చార్జులు పాల్గొన్నారు మొదట అనుకున్న సమయానికి



జగిత్యాల జిల్లా మీదుగా ఓబులాపూర్ గోదారి బ్రిడ్జి దాటి నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ నియోజకవర్గానికి చెందిన బాధన్ కుర్తి బ్రిడ్జ్ మీదుగా జనహిత పాదయాత్రను అక్కడ గల బుద్ధ విగ్రహానికి పూలమాల అర్పించి ప్రారంభించిన ఎఐసిసి సభ్యురాలు తెలంగాణ ఇంచార్జ్ గాంధయవాది మీనాక్షి నటరాజన్ సూర్జపూర్ మస్కాపూర్ రోడ్డు మీదుగా ఖానాపూర్ పట్టణంలోని ఇంద్రనగర్ కొత్త బస్టాండ్ మీదుగా పాత బస్టాండ్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్థానిక అంగడి బజార్ నుంచి శివాజీ నగర్ మీదుగా శివాజీ నగర్ మీదుగా శివాజీ విగ్రహానికి పూలమాల ఏర్పర్చి శాంతినగర్ చౌరస్తాలో సాంప్రదాయ సిద్ధ బతుకమ్మ పూజించే మహిళలచే మమేకమై మార్కెట్ కమిటీ ప్రాంతంలోని రాజీవ్ గాంధీ విగ్రహం మీదుగా ఎన్టీఆర్ చౌక్ మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం వరకు పాదయాత్ర ఘనంగా అట్టహాసంగా జరిగింది అడుగడుగునా ప్రజల నీరాజనాలు స్థానిక ఎమ్మెల్యే బొజ్జు తో పాటు పాదయాత్రలో పాల్గొన్న వారిని ఖానాపూర్ పట్టణ ప్రజలు స్వాగతించారు సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పాదయాత్ర జరిగిన సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఆధ్వర్యంలో ఎస్పీలు ఉపేంద్ర రెడ్డి అవినాష్ కుమార్ పర్యవేక్షణలో వందలాది మంది పోలీసులు ఎలాంటి సంఘటనలు జరగకుండా శాంతియుతంగా పాదయాత్రను ముగించడానికి కృషి చేశారు.

## జనహిత పాదయాత్రకు వెళ్లిన ఆదిలాబాద్ కాంగ్రెస్ శ్రేణులు

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేయడం, కార్యకర్త ల మధ్య సమన్వయాన్ని పెం పొందించడమే జనహిత పాద యత్ర ముఖ్య ఉద్దేశ్యమని కాం గ్రెస్ పార్టీ నాయకులు గిమ్మ సంతోష్, శంకర్ , ప్రభాకర్, విఠ ల్, రాజేశ్వర్ లు అన్నారు. తె లంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ , టీపీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ల నేతృత్వంలో నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో జరుగను న్న జనహిత పాదయాత్రలో పాల్గొనేందుకు ఆదివారం ఆది లాబాద్ నుండి నేతలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఆదిలా బాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇం చార్జి కంది శ్రీనివాస రెడ్డి నేతృ త్వంలో దాదాపు 2 వందల యాభైమందికి పైగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బ స్సులు, ఇతర వాహనాలలో బయలుదేరారు. కార్యకర్తల మనోభావాలను గౌరవించడం, కార్యకర్తలంతా



ఐక్యంగా పని చేయాల్సిన అవసరాన్ని గుర్తిం చే ఈ జనహిత పాదయాత్ర చే పట్టబడిందని నేతలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో నియోజ క వర్గంలోని నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యం వెంటనే లాభాలు ప్రకటించాలి

**రామకృష్ణాపూర్, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** సింగరేణి యాజమాన్యం వెంటనే లాభాలను ప్రకటించకపోతే సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని సిఐటియు బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు సాంబారు వెంకటస్వామి, అల్లి రాజేందర్ లు అన్నారు. ఆదివారం రామకృష్ణాపూర్ పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మందమరి బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఎన్నికలతోనే కార్మిక సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి కార్మికుల్లో వస్తున్న అసంతృప్తిని గమనించి ఓడిన సంఘాల వలె వినతి పత్రాలు ఇస్తున్నారని, ఎన్నికల్లో గెలిచి స్ట్రక్చరల్ సమావేశాలలో చర్చించిన వాటిపై సర్క్యులర్లు ఇప్పించి అమలు చేయించలేకపోతున్నారని విమర్శించారు. వేజ్ బోర్డ్ ఒప్పందానికి కూడా కమిటీ వేయించి ఆలస్యం చేస్తున్న గుర్తింపు సంఘం తీరే దీనికి నిదర్శనం అని అన్ని సంఘాల ఆధ్వర్యంలో లేబర్ కమిషనర్ వద్ద చేసుకున్న 12.3 ఒప్పందాలను అమలు చేయించలేకపోతున్నారని తాజాగా జరిగిన మెడికల్ బోర్డులో మైనింగ్ స్టాప్ కు సూటబుల్ జాబు ఇప్పించలేకపోయారని, గత 9 నెలలుగా ఫిట్ ఇవ్వకుండా ఆపుకొని ఇప్పుడు ఫిట్ ఇవ్వడం సరైనది కాదని, గతంలో తాము గెలిచినప్పుడు జులైలో లాభాల వాటా ఇప్పించామని గొప్పలు చెప్పే నాయకులు నేటికీ లాభాలను సంస్థ చేత ప్రకటింప చేయలేక వాటా కోరడం సరైనది కాదన్నారు. నేటికీ బాట బూట్లు ఇప్పిస్తామని నాణ్యమైన రక్షణ పరికరాలు ఇప్పిస్తామని చెప్తూ కాలం గడుపుతున్నారే తప్ప వాటిని అమలు చేయించలేక పోతున్నారని కార్మికుల్లో విపరీతమైన అసంతృప్తి ఉన్నదని ఇప్పటికైనా గెలిచిన సంఘం కార్మిక



సమస్యలపై దృష్టి పెట్టి పనిచేయాలని సూచించారు. శనివారం కేకే 5 గని పై జరిగిన ప్రమాదంలో కార్మికుడు మృతి చెందడం చాలా బాధాకరమని సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీలు అనుభవజ్ఞులచే నడిపించాలని, ఉన్న కమిటీలు సరిగ్గా పనిచేయకపోవడం మూలంగానే ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎవరైనా కార్మికుల ప్రశ్నిస్తే వారిని రిలేలు మారుస్తూ మానసిక ఒత్తిడికి గురిచేస్తూ పోతున్నారని, దానితో డ్యూటీలు చేయలేక నాగాలు పెరుగుతున్నాయని, ఫ్రీ షిఫ్టు నడపడం వలన షిఫ్ట లలో కార్మికుల సంఖ్య తక్కువగా ఉండడంతో పని ఒత్తిడి పెరుగుతున్న గుర్తింపు సంఘం పట్టించుకోకపోవడం సరైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జోర్క.వెంకటేష్, మైనింగ్ స్టాఫ్ సభ్యులు కుక్కల. శ్రీనివాస్, వివిధ గనుల ఫిట్, అసిస్టెంట్ సెక్రటరీలు దెబ్బటి.తిరుపతి, నాగవెల్లి.శ్రీధర్, పసునూటి.శ్రీకాంత్, ఆగిడి.రాజ్ కుమార్, కాంపెల్లి.నాగరాజు, నామాని.సురేష్, సయ్యద్. అమీర్, లింగాల.రమేష్, చైతన్య, భద్రి.ఆదర్శ్, మహమ్మద్ తాజుద్దీన్ లు పాల్గొన్నారు.

# కాసిపేటలో రాష్ట్ర వయోజన విద్యా శాఖ డైరెక్టర్ పర్యటన





**కాసిపేట, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** కాసిపేట మండలంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల్లో 100% అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర వయోజన విద్యా శాఖ డైరెక్టర్ శ్రీమతి. డా.జి.ఉషారాణి పర్యటించారు. ముత్యంపల్లి రైతు వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మానవ వనరుల అభివృద్ధియే దేశాభివృద్ధి - ప్రతి వ్యక్తి చదువుకోవడం ప్రాథమిక అవసరం అన్నారు. 100 రోజుల్లో 100% అక్షరాస్యత సాధించుటకు కృషి చేసిన జిల్లా వయోజన విద్యా శాఖ వారిని, సెర్ప్ సిబ్బందిని అభినందించారు. అనంతరం అభ్యాసకులతో స్వయంగా ముచ్చటించారు. అక్షరాస్యత కేంద్రాల్లో నేర్చుకున్న విద్యను పలకా బలపం పట్టుకుని తమ పేర్లను రాసి డైరెక్టర్ కి చూపెట్టడం జరిగింది. ఉల్లాస్ కార్యక్రమం గురించి డైరెక్టర్ మాట్లాడుతూ ఓపెన్ టెన్త్ ,ఓపెన్ ఇంటర్ ద్వారా విద్యను అభ్యసించాలని అన్నారు. ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ పొందాలనుకునేవారు ఈ నెల 18 ఆగస్టు లోగా అడ్మిషన్స్ పొందాలని అన్నారు. కాసిపేట మండలానికి మొదటిసారిగా పర్యటించిన నేపథ్యంలో జిల్లా వయోజన విద్యాశాఖ సిబ్బంది , సెర్ప్ సిబ్బంది తరుపున డైరెక్టర్ కి పూల మొక్కను అందచేసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్ క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణమూర్తి, ఎపియం రాజ్ కుమార్, డిఆర్పీలు శంకరి, సుమన్, సిసి లు ఎస్ రాజమల్లు, పీ రాజమాలు, అశోక్, లక్ష్మీ, శారదా, వసంత ఎమ్మెస్ సిబ్బంది, వాలంటరీ టీచర్లు, అభ్యసకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక





**చెన్నూర్, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** భీమారం మండల కేంద్రంలో,ఆదివారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేసి సీనియర్ జర్నలిస్టు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి.మధు జాతీయ కార్యదర్శి కొంకటి.లక్ష్మణ్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నెరువట్ల, రాజలింగం అధ్యక్షతన జరిగిన సమావేశంలో, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ కార్యక్రమాన్ని నిర్వహించారు.భీమారం మండల ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ అధ్యక్షులు మంతెన. సమ్మయ్య ఉపాధ్యక్షులు ఆవిడపు. సురేష్ ఉపాధ్యక్షులు గాలిపెల్లి. నాగభూషణ్ ప్రధాన కార్యదర్శి దుర్గం. తిరుపతి ప్రచార కార్యదర్శి కుమ్రే. సాగర్ సహాయ కార్యదర్శి దాసరి. నరేందర్ కోశాధికారి పోతం. సమ్మయ్య, ధరవత్. శంకర్ లు కార్యవర్గం సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షులు మంతెన సమ్మయ్య మాట్లాడుతు. జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకుల దిశా నిర్దేశంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం, మండలంలోని పలు గ్రామాలలో, పూర్తిస్థాయిలో, మండల కమిటీ సభ్యులము నిర్మాణం కోసం కృషి చేయడం జరుగుతుందని, అధ్యక్షులు గా బాధ్యతలు అప్పగించినందులకు ప్రతి ఒకరికి ప్రత్యేక జై భీమ్ లు తెలిజేస్తూ శిరస్సు వంచి ధన్యవాదములు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం మంచిర్యాల జిల్లా కో కన్వీనర్లు, ఆసంపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కొల్లూరి రవికుమార్, పానుగంటి. రాజలింగు సింగరేణి ఎస్ సి, ఎస్ ఎస్టీ ఏంప్లాయిస్, జాడి. నరేష్, మద్దెల. నరసింహులు జిల్లా నాయకులు, యువకులు, ఆటో,ట్రాలీడ్రైవర్లు పాల్గొన్నారు. నూతనంగా నియమితులైన ఆల్ ఇండియా అంబేద్కర్ య-ువజన సంఘం, కమిటీకి, జాతీయ, రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# 9న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవ వేడుకలు



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):**ఈ నెల 9న అంతర్జాతీయ ఆ దివాసి దినోత్సవ వేడుకలు ఆ దిలాబాద్ లో ఘనంగా నిర్వ హిం చనున్నామని తుడుందె బ్బ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ తెలిపారు. ఈ అంతర్జాతీయ ఆదివా సి దినోత్సవ వేడుకలలో ఆది వాసి గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అది లాబాద్ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్ కొమరం భీమ్ (కలెక్టర్)చౌక్‌లో నిర్వహించే ఈ ప్రపంచ ఆదివాసి దినోత్సవం సభకు భారీ సంఖ్యలో తరలి వచ్చిసభను విజయవంతం చే యాలని తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ గోడం గణేష్ విజ్ఞప్తి చేశారు. అదిలాబాద్ జిల్లాలోని అన్ని మండలాల ఆదివాసి ప్రజలు మహిళలు భారీ ఎత్తున తరలి రావాలని కోరారు. అంతర్జాతీయ ఆదివాసి ది నోత్సవానికి ఆదివాసి సంఘా లు 9 తెగల ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక వాదు లు, మేధావులు, యువజన విద్యార్థి,మహి ళ, కార్మిక కర్షక సంఘాలు, ఆ న్ని రాజకీయా పార్టీల నేతలు, అంద రు కూడా ఆహ్వానితులే నని అన్నారు. తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ ముఖ్య అతిథిగా పాల్గొ నగా జిల్లా లోని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఆగస్టు 9 న ప్రపంచ ఆదివాసి దినోత్స వం సందర్భంగా జిల్లా కేంద్రం లోని రెవెన్యూ గార్డెన్ లో వేడు కలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ ఆది వాసి దినోత్సవ వేడుకలకు ఆదివాసి సాంస్కృతిక సాంప్రదాయ నృ త్య వేడు కలకు, డోలు, సన్నా యి, కాళీ కోమ్ పేప్రే తుడుం వాయిద్యాలతో ఘనంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని ఆదివాసి గిరిజను లు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమా నికి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## జనహిత పాదయాత్రకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు



**లక్ష్మణ చాంద, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఖానాపూర్ నియోజకవర్గం లో నిర్వహించే జనహిత పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు ఆధ్వర్యంలో ఆదివారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్నాల రాజేశ్వర్, మాజీ ఎంపీపీ కోండ్ర నరేష్ రెడ్డి, మాజీ జెడ్పిటీసీలు ఓస రాజేశ్వర్, నారా గౌడ్, ప్రతాపరెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సమ్మెట రవి, కిరణ్ ఠాకూర్, వ్యవసాయ కమిటీ డైరెక్టర్ సుంకరి సురేష్, నాయకులు బిట్లింగు రజనీకాంత్, సిరిపురం నాగేష్,అస్గర్, రమణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## వైభవంగా ఆంజనేయస్వామి ఆలయం ఎదుట ధ్వజ స్థంభం ప్రతిష్టాపన



**సోన్, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** సోన్ మండలం కడ్తాల్ గ్రామం లో ఎన్.హెచ్ 44 జాతీయ రహదారి పడమటి ముఖ ద్వారం ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం ఎదుట ఆదివారం ధ్వజస్థంభం (ఏకశిల)ప్రతిష్టాపన కార్యక్రమం వేద మంత్రోచ్చరణ మధ్య ఘనంగా నిర్వహించారు. అదిలాబాద్ ఉమ్మడి మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వి. శోభారాణి, సత్యనారాయణ గౌడ్ దంపతులు పాల్గొని ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించారు. ఆంజనేయస్వామి అనుగ్రహంతో ప్రజలకు మేలు కలగాలని, పాడి పంటలు సమృద్ధిగా పండి సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు బర్మ రాజ నర్సయ్య, పిఎసిఎస్ మంజులాపూర్ వైస్ చైర్మన్ బి .గంగాదాస్, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్, బర్మ రవీందర్, మాజీ ఉప సర్పంచ్ భీమేష్ నాయకులు కే.లక్ష్మారెడ్డి, మద్దెల గంగాధర్,గుర్రం ఆశన్న, బర్మ శ్రీకాంత్, పూజారి రాజేశ్వర్ , నాయకులు అంకం రవి, గుర్రం గంగన్న, సాయన్న పాల్గొన్నారు.

## నిధుల మంజూరితో వడ్యాల్‌లో కాంగ్రెస్ ముఖ్య నాయకులకు పాలాభిషేకం



**లక్ష్మణ చాంద, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** ఇటీవల వడ్యాల్ గ్రామస్తులు తమ గ్రామ అభివృద్ధి కోసం కూచాడి శ్రీహరి రావు ఆధ్వర్యంలో నిధులు కావాలని హైదరాబాద్ వెళ్లి ముఖ్య నాయకులను కలిసి రావడంతో తమ గ్రామానికి నిధులు మంజూరి అయినట్టు వారు తెలిపారు. రామాలయం గుడికి 50 లక్షలు, రేణుక ఎల్లమ్మ ప్రహరీ గోడకు 16 లక్షలు, శుక్రవారం అమ్మవారి దేవాలయానికి 15 లక్షలు నిధులు మంజూరి కావడంతో ఆదివారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు చిత్రపటాలకు గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు కలిసి పాలాభిషేకం చేశారు. వడ్యాల్ గ్రామానికి నిధులు మంజూరి చేయించిన కూచాడి శ్రీహరి రావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ కోండ్ర నరేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు నారా గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కిరణ్ ఠాకూర్, మైనార్టీ నాయకులు అస్గర్ గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సింగిల్ విండో చైర్మన్ మృతి



**బెల్లంపల్లి, ఆగస్టు 3 (ప్రజాజ్యోతి):** బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి సింగిల్ విండో మాజీ చైర్మన్ సంగతి పెద్దన్న (92) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గత నెల 31న మంచిర్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మెన్ మత్తమారి సూరిబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కారుకురి రాంచందర్, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగతి సత్యనారాయణ తదితర పేర్కొన్నారు.

## జనహిత పాదయాత్ర లో బెల్లంపల్లి సీనియర్ నాయకులు



**బెల్లంపల్లి, ఆగస్టు 3 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మరియు పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జనహిత పాదయాత్ర ఖానాపూర్ నియోజకవర్గం నిర్మల్ జిల్లాలో బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ ఆదేశాలతో పాల్గొన్న బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మెన్ మత్తమారి సూరిబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కార్యాకరి రాంచందర్, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, తాండూర్ మండల్ అధ్యక్షులు ఈస, కాసిపేట మండల్ పార్టీ అధ్యక్షులు రత్నం ప్రదీప్, తాండూర్ మండల్ మాజీ అధ్యక్షులు సిరంగి శంకర్, ఓబీసీ కో చైర్మెన్ బండి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మధ్యాన భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**నార్నూర్, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** మధ్యాన భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని నార్నూర్ మండల మధ్యాన భోజన రాష్ట్ర సభ్యుడు ఝాడే. నాందేవ్ మీడియాతో డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మధ్యాన భోజన కార్మికులకు కనీస గౌరవ వేతనం పదివేల రూపాయలు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగింది వెంటనే తొందరలో అమలు చేయాలి. కోడిగుడ్లు, వంట సరుకులు ప్రభుత్వమే సరఫరా చేయాలి. వంట కార్మికులను తొలగించకుండా జి.యో విడుదల చేయాలి. ప్రభుత్వమే వంట గ్యాస్ ను సరఫరా చెయ్యాలని గత ఆరు నెలల నుండి పెండింగ్ బిల్ చెల్లించాలని కోరారు.

## ఆప్యాయత పలకరింపు



**బెల్లంపల్లి, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల్ జిల్లా గాదెరగాడిలో జరిగిన ఫంక్షన్‌లో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు బెల్లంపల్లి తాజ్ సేవ సమితి అధ్యక్షులు ఉస్మాన్ భాయ్ ని ఆప్యాయంగా పలకరించారు. వారి సేవ కార్యక్రమల గురించి అడిగి తెలుసుకున్ని, మీరు చేస్తున్న సేవ కార్యక్రమలు ఎంతో అభినందనీయమని యువత ఇలాంటి మంచి మార్గంలో నడవాలని అన్నారు. ఆప్యాయంగా పల్కరించిన దివాకర్ రావు ని ఉస్మాన్ కృతజ్ఞతలు తెలియచేసారు. వారితో పాటు తాజ్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బోథ్ కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

- 1969 నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్న నెన్ సింగ్ చౌహాన్ బీఆర్ ఎస్‌లో చేరిక
- గులాబీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లా బోథ్ అసెం బ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కి బిగ్ షాక్ తగిలింది. నెరడి గొండ మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన నెన్ సింగ్ చౌహాన్ 1969 లో కాంగ్రెస్ పా ర్టీలో చేరిన ఆయన గత 56 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. ఆది వారం నెరడిగొండ మండల కేం ద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఆయన తో పాటు సోలంకి ఉ త్తం, పలువురు ఈ సందర్భం గా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నెన్ సింగ్ చౌ హన్ మాట్లాడుతూ 56 సంవ త్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని, పార్టీ అభివృద్ధికి ఎన్నో సంవత్సరాలు కష్టపడ్డా నని కానీ ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉం డి తెలుగుదేశం పార్టీ నుండి వచ్చిన వ్యక్తికి సీఎం చేయడం తో ఆయన సీనియర్లకు తగిన గౌరవం ఇవ్వట్లేదని, ప్రజాపాలన పేరుతో రాష్ట్ర ప్రజలను ఇబ్బందులకు గురిచేయడాన్ని చూసి పార్టీ మారాలని నిర్ణ యించుకొని ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సమక్షంలో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ పార్టీలో చేరానని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కేవలం రాజకీ య పార్టీ కాదని, తెలంగాణ రా ష్ట్రం కోసం పుట్టిన శ్రీరామ రక్ష అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ద్రోహాలు చేయడం కొత్త కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గీత కరణ్, గు లాబ్, మదన్ తదితరులు ఉ న్నారు.

## గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యా యుల పదోన్నతి ప్రక్రియ వాయిదా వేయాలి



**ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలోని గిరిజన ప్రాంతం లో ఉపాధ్యాయుల ప్రమోషన్ లు వాయిదా వేయాలని తెలం గాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ (టిజిటిటిఎఫ్) రాష్ట్ర ప్రధానా కార్యదర్శి గణేశ రాథోడ్ ప్రభు త్వానికి డిమాండ్ చేశారు. తెలంగాణా రాష్ట్రంలో ఉపా ధ్యాయుల ప్రమోసన్ లలో ఎస్సీ , ఎస్టీ రిసర్వేషన్ లు అ మలు చేయాలని, లేదా ప్రమో షన్ శెడ్యూల్ నూ వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. ఆడక్వెస్సి అనే పదానీ తీసు కొని వచ్చి మాకు రావాల్సిన రీసర్వెన్లు ఇవ్వకుండా అన్యా యం చెయడం జరుగుతుంద ని, గిరిజన ప్రాంతంలో గిరిజన ఉపాధ్యాయులకు, ఎస్సీ, ఎస్టీ, దళిత ఉపాధ్యాయుల రొస్టర్ ను అమలు చేయాలని,గిరిజన ప్రాంతంలో 5వ షెడ్యూల్ హ క్కులను అమలు చేయాలనీ ప్రజా ప్రభుత్వంను కోరారు. ఈ సందర్భంగా అదిలాబాద్ జిల్లా ఉట్నూరు గిరిజన ప్రాం తం లో బాబా సాహెబ్ అంబె డ్కర్ విగ్రహం వద్ద నిరసన కా ర్యక్రమం నిర్వహించి బాబా సా హెబ్ అంబేద్కర్ విగ్రహనికి టి జి టిటిఎఫ్ సంఘం ఆధ్వ ర్యం లో వినతి పత్రాని ఇచ్చారు. వెంటనే ఉపాధ్యాయా ప్రమోష న్ ను ఎజెన్సీ లొ వాయిదా వే సీ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయు ల కు న్యాయం చేయాలని డి మాండ్ చేశారు,ఈ కార్య క్ర మంలో ప్రధానా కార్య దర్శి గణేశ్ రాథోడ్, అదిలాబాద్ జి ల్లా నాయకులూ రాథోడ్ గజేం దర్, రవీందర్, నాందేవ్, రవీం దర్, సెర్సింగ్, ఉట్నూరు మం డల శాఖ ఆధ్యక్సులు జాధవ్ పవన్, రాష్ట్ర నాయకులు ది గంబర్, కొమరంభీం ఆసిఫా బాద్ జిల్లా నాయకులు రంజిత్ పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసిన కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 3 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో జరిగిన జనహిత పాదయాత్ర కు విచ్చిన తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక శాఖా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారా వు ను ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీని వాస రెడ్డి మర్యాద పూర్వ కంగా కలిశారు. ఖానాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే వెడ్మబొజ్జు క్యాంపు కార్యాలయంలో మంత్రిని శాలువాతో సత్కరించారు. నియోజకవర్గ విషయాలపై చ ర్చించారు. మాజీ మంత్రి అల్లో ల ఇంద్రకరణ్ రెడ్డి, జైనథ్ మా ర్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి, యువజన కాంగ్రెస్ స్టేట్ సెక్ర టరీ శాంతన్ రావు, గిమ్మ సం తోష్ తదితరులున్నారు.

# కలిసి సాగుదాం.. యూనివర్సిటీని సాధించుకుందాం

- రండి కలిసికట్టుగా ముందుకు సాగుదాం
- విశ్వవిద్యాలయాన్ని సాధించుకుందాం.
- జిల్లాను విద్యా కేంద్రంగా మార్చుకుందాం.
- అదిలాబాద్ జిల్లా విశ్వవిద్యాలయ సాధన సమితి



**బోథ్, ఆగస్టు 3 (ప్రజాజ్యోతి):** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని లైబ్రరీ భవనంలో ఆదివారం యూనివర్సిటీ సాధన సమితి సభ్యులు సమావేశమై విశ్వవిద్యాలయ ఆవశ్యతను లైబ్రరీ లో చదువుకుంటున్న అభ్యర్థులకు వివరించారు. ఈ సందర్భంగా సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లా అన్ని రంగాలలో వెనుకబాటుకు గురవుతూ అభివృద్ధికి ఆమడ దూరంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అక్షర క్రమంలో ముందున్న ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి లో మాత్రం అందనంత దూరంలోనే ఉంది అని తెలిపారు. ముఖ్యంగా ఉన్నత విద్యా పరంగా ఈ ప్రాంత పేద బిడ్డలకు ఉన్నత విద్య అందని ద్రాక్ష గానే మిగిలిపోతుందని తెలిపారు. యూనివర్సిటీ లేకపోవడం మూలంగా ఆర్థిక భారం ఒకవైపు, దూర భారం మరోవైపుగా ఉండటంతో ఉన్నత విద్యకు జిల్లా బిడ్డలు దూరమవుతూనే ఉన్నారని తెలిపారు. అదిలాబాద్ జిల్లా విద్యార్థుల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం యూనివర్సిటీ ఏర్పాటుకు పూనుకొని ముందుకు వచ్చి కలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయ ఏర్పాటుతో ఈ ప్రాంతం అభివృద్ధితో పాటుగా ఎన్నో రకాలుగా ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బద్దం పురుషోత్తం రెడ్డి, కో కన్వీనర్, రమణ గౌడ్, సుహాసిని రెడ్డి, డాక్టర్ నరేందర్ రెడ్డి, డాక్టర్ రవి కుమార్, నిఖిల్, ఏబీవీపీ జిల్లా కన్వీనర్, డాక్టర్ ఉదారి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# ఎందుకమ్మా నన్ను ఈ గ్రామాల్లో కన్నావు...

## కనీసం మనుషులు నడవలేని దారమ్మ మనది

**ఆసిఫాబాద్, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని సిర్పూర్ (టి) మండలం చీలపల్లి గ్రామపంచాయతీ పూసిగూడలో పిల్లలు గ్రామంలోని పాఠశాలకు వెళ్లాలన్న, ఇంటి నుంచి బయట అడుగు పెట్టాలన్నా బురదలో కాలు పెట్టి కాలు తీయాల్సిందే గ్రామానికి వెళ్లాలంటే, గ్రామస్తులు బయట ప్రపంచానికి పట్టణానికి రావాలంటే ఇదో గండం అదే వారికి రహదారి నరక ప్రయాణం. ఎందుకమ్మా నన్ను ఈ గ్రామంలో కన్నావు. అనే పదం గుర్తుకొస్తుంది.గ్రామంలోని పాఠశాలలకు వచ్చే ఉపాధ్యాయులు సైతం ఇలా అయ్యో మేము ఏం పాపం చేశాము. దేవుడా మమ్మల్ని ఇలాంటి గ్రామంలోని పాఠశాలలకు ఉపాధ్యాయులుగా పెట్టావు. అంటూ తలపట్టు కుంటున్నారు. నొసలు కొట్టుకుంటూ ప్రతిరోజూ కిలోమీటర్ల మేర అద్వాన్నంగా ఉన్న గ్రామాల రహదారులను దాటుతు కుటుంబాన్ని పోషించి బతకడం కోసం భరించలేని బతుకు బాట అయిన తప్పని పరిస్థితుల్లోను గ్రామాలకు చేరుకుని అక్కడి గిరిజనుల పిల్లలకు విద్యను బోధిస్తున్నామని, ఉపాధ్యాయులు వాపోతున్నారు. గ్రామస్తులకు విద్య విలువ తెలియక పిల్లలను బడికి పంపడానికి ఆసక్తి చూపడం లేదంటున్నారు.అక్కడ బోధిస్తున్నా.. ఉపాధ్యాయులు. లాంగ్వేజ్ ప్రాబ్లమ్స్ పిల్లల్లో ఉందని ఉపాధ్యాయులు కష్టతరమైన తమకు వచ్చిన భాషను నేర్చుకుని విద్యను నేర్పు తున్నామంటున్నారు. ఎక్కడో మారుమూల అటవీ ప్రాంత ప్రదేశాల్లో తలదాచుకున్న తమను అధికారులు, ప్రభుత్వాలు గిరిజన ఆదివాసీల బతుకులు మార్చలం టున్నారు. ప్రభుత్వాలు మారిన గ్రామాల రహదారుల పరిస్థి తులు మాత్రం చూస్తుంటే ఒకాంతకు ఏడుపే వస్తుంది. అంటున్నారు. ఆ గ్రామస్తులు. చినుకు పడితే ఇంటిముందు నుంచి మొదలు పెడితే మళ్ళీ ఇంట్లోకి అడుగు పెట్టె వరకు బురదామయంగా గ్రామం.

**వాగు దాటేలోగా ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంది: సిడం భీంరావు పూసిగూడా**



పూసిగూడా గ్రామానికి చెందిన సిడం భీంరావు ప్రజాజ్యోతితో తమ గ్రామ రహదారిపై పరిస్థితిని చెప్పుకొచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో జ్వరాలు, ఇతర అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో గ్రామానికి చెందిన వాగు దాటేలోగా గ్రామస్తులము ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఉన్నాయని ఆరోపించారు. అధికారులు స్పందించి గ్రామ వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని, రహదారి బాగు చేయాలని కోరారు.

**తరాలు అంతరించి పోతున్న అంధకారంలోనే ఆదివాసీల బతుకులు**

సిర్పూర్ కాగజ్ నియోజకవర్గంలోని కొన్ని మండలాల్లోని గ్రామాల ప్రజలు అనేక సమస్యలతో సరైన సౌకర్యాలు లేక సతమతమవుతూ అంతరించి పోతున్న తమను ఇకనైనా అధికారులు, ప్రభుత్వం గుర్తించి సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు. కాగజ్ మండలంలోని పెద్దమాలిని గ్రామంలో దాదాపు 500 వందల మంది జనాభా ఉందని గ్రామంలో టవర్లు, మొబైల్స్ కి సిగ్నల్స్,రహదారి,సిసి రోడ్లు లేవని మె-ుబైల్ సిగ్నల్స్ కోసం ట్యాన్కర్ ఎక్కాలని గ్రామస్తులు, గ్రామ పటేల్ ధౌలత్ తెలిపారు.తదితర సౌకర్యాలు లేక అంధకారంలోనే నేటికి బతుకు ఏళ్లదిస్తున్నామని వాపోతున్నారు. పూసిగూడలో తరాలుగా జీవిస్తున్న వారికి



సరైన వసతులు లేవు సిగ్నల్ టవర్లు లేవు,బాగు పడ్డ రహదారులు లేవు.కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి ఉన్న ప్రధాన రహదారి మాత్రం గ్రామస్తులకు అదొక్కటే ఉంటుంది. ఆ గ్రామానికి వెళ్లాలంటే వాగులు, వంకలు, ఒర్రెలు నరకాన్ని అనుభవిస్తూ వెళ్లాల్సిందే.ఏదైనా జరగరాని ప్రమాదంలో గాయపడితే ఫోన్ చేయడానికి సమాచారాన్ని అందివ్వడానికి వీలుగా ఉండదు. ఎవరో ఒకరు నిత్యావసర సరుకుల, తదితర ఎమర్జెన్సీ పనుల నిమిత్తము మాత్రమే దారి ప్రయాణంలో కలుస్తారు.లేదంటే ఆ దారుల్లో ఆ గ్రామాలకు రాకపోకలు ఒంటరి ప్రయాణం అంతే సంగతి అన్నట్లుగా ఉంటున్నట్లు ఉంది అనిపిస్తుంది.

ఇక రాత్రుల్లో ప్రయాణం అమ్మో నాకొద్దు ఆ గ్రామానికి ప్రయాణం

సామాన్యంగా పగలే ఒకటి రెండు బైకులు, ఇద్దరు ఒకరు మనుషులు చుట్టుపక్కల భయానక గుంతలు లోయలు, దట్టమైన అటవీ ప్రాంతంలోని అడవులు దాటాక పొలాల్లో వ్యవసాయ రైతులు అంతే ఇది పగలు కనిపిస్తారు. ఇక రాత్రి అయితే చిమ్మటి చీకట్లో అసలే రహదారులు గుంతలుగా చెప్పలేని విధంగా నడవలేని మాదిరిగా ఉన్న రోడ్లు రాత్రుల్లో ప్రయాణం అంటే గుండెల్లో వణుకు పుట్టాలి లేదా బతకలన్న ఆశ వదులు కోవాలి.గ్రామాల రహదారి ప్రయాణంలో మార్గమధ్యంలో వర్షం వస్తే అంతే సంగతి స్థానికంగా ఆ ప్రయాణికులు అంతుచిక్కని జాడలో ఉంటారు. తలరాతలు రాసింటే ఇంటికి చేరుకుంటారు. లేదంటే అదే ప్రయాణంలో అంతం అవుతారు.ఇది నేటికీ మారని మా ఆదివాసీల గ్రామాల రహదారులు, ఆదివాసీల బతుకులు మరెన్నడు మారెను సారు అంటూ గోడు వెళ్లగక్కుతున్న గ్రామాల ప్రజలు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవంను విజయవంతం చేయండి

*రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ*

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** ఈనెల 9న జరగనున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల ను ఆదివాసి గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవం తం చేయాలని మాజీ ఎంపీ రా జ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అ ధ్యక్షుడు సోయం బాపురావు కోరారు. ఆదిలాబాద్ జిల్లా బ జార్ హత్నూర్ మండల కేంద్రం లో ఈనెల 9వ తేదీన జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ పోస్టర్ లను రాజ్ గోండ్ సేవా సమితి సభ్యులతో కలిసి ఆ యన ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సో యం బాపూ రావు మాట్లాడు తూ ఆదివాసి దినోత్సవం సం దర్భంగా కొమరాంభీం ఆసిఫా బాద్ జిల్లా కేంద్రంలో రాజ్ గోం డ్ సేవ సమితి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ, ర్యాలీ నిర్వహించడం జరుగు తుంద ని, ప్రతి ఒక్క ఆదివాసీ బిడ్డ హాజరై సభను విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో



కాంగ్రెస్ పార్టీ బోథ్ అసెంబ్లీ ఇంచార్జ్ ఆడే గజేందర్, రాజ్ గోండ్ సే వా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షు లు సేడ్మకి ఆనంద్ రావు, ఇ చ్చోడ మార్కెట్ కమిటీ చేర్మెన్ కోటేశ్వర్, మాజీ జెడ్పిటిసి సభ్యుడు గోక గణేష్ రెడ్డి తది తరులు ఉన్నారు.

# ప్రభుత్వ నిధులతో చేసే పనుల్లో సదుద్దేశ్యం ఉండాలి

*ప్రజలకు అసౌకర్యం కలగకూడదు అని జైచందర్ హెచ్చరించారు.*
*దేవాపూర్ సున్నపు రాయి గనిని సందర్శించిన గనుల భద్రత డైరెక్టర్లు*

**కాసిపేట్, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** కాసిపేట మండలంలోని దేవాపూర్ సున్నపు రాయి గనిని గనుల భద్రత డిప్యూటీ డైరెక్టర్ జనరల్ టి.ఆర్.కన్నన్, (సౌత్ సెంట్రల్ జోన్) అశోక్ కుమార్, గనుల భద్రత డైరెక్టర్ (హైదరాబాద్ రీజియన్-II) ఎన్. నాగేశ్వర్ రావు, టి.ఎస్.ఎం.డి.సి. లిమిటెడ్ వారి దేవాపూర్ సున్నపు రాయి గని ని సందర్శించారు.యూనిట్ హెడ్ బాలగిరిధర్, రాజశేఖర్ రెడ్డి జిఎం-మైన్స్ ఆఫ్ మెస్సర్స్. టిఎస్ఎమ్‌డిసి లిమిటెడ్, ఎన్‌పి సహారే-హెచ్ఓడి మైన్స్, ఆనంద్ కులకర్ణి-హెచ్ఓడి-హెచ్ఆర్ మైన్స్ అధికారులు తనిఖీ అధికారులకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు తనిఖీ అధికారులు పనిప్రాంతాలను తనిఖీచేసి, గనులలో భద్రతను మెరుగుపరచడానికి టిఎస్ఎమ్‌డిసి అధికారులతో చర్చలు జరిపారు. గని కార్మికులలో అవగాహన కల్పించాలని డిజిఎంఎస్ సూచించారు. కార్మికులకు సరైన శిక్షణ అందించ డానికి వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి అన్ని ప్రయత్నాలు చేయా లని యాజమాన్యానికి సూచించారు గని కార్మికులకు అందిస్తున్న సంక్షేమ సౌకర్యాలను సమీక్షించి.దేవాపూర్ గనులను ప్రమాద రహిత గనులుగా మార్చడానికి భద్రతా జాగ్రత్తలు తీసుకోవాలని సురక్షితమైన ఆపరేటింగ్ విధానాలను అనుసరించాలని గని నిర్వాహకులకు అధికా రులు సూచించారు.

# చందా పేరుతో బలవంతపు వ సూళ్లకు పాల్పడిన వారిపై చట్ట పరమైన చర్యలు

- రానున్న గణపతి నవరాత్రి ఉ త్సవాల సందర్భంగా ముంద స్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సూచన
- ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా వసూళ్లకు పాల్పడితే చర్యలు
- యువత, కమిటీ సభ్యులు డబ్బు, వస్తు రూపేన ప్రజలను ఇబ్బందులకు గురిచేయరాదు
- ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్. జీవ న్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదిలా బాద్ సబ్ డివిజనల్ వ్యాప్తంగా యువత, గణపతి కమిటీ సభ్యులు ప్రజల ఇష్టానికి వ్యతి రేకంగా బలవంతంగా చందా రూపైన వసూళ్లకు పాల్పడితే బాధితుల ఫిర్యాదుల మేరకు వారిపై చట్టపకారం చర్యలు తీ సుకోబడతాయని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత, వాతావ రణంలో నిర్వహించుకోవాలని, ప్రజలు ఇష్టప్రకారం ఇచ్చిన వాటిని మాత్రమే స్వీకరించాలని, బలవంతంగా డబ్బులను, వ స్తువులను వసూలు చేసిన ఎ డల చర్యలు తప్పవని తెలిపారు. ఈనెల చివరి వారంలో రానున్న వినాయక చవితి సంద ర్భంగా ప్రజలు ప్రశాంత వాతా వరణంలో ఉత్సవాల నిర్వ హించుకోవడానికి పటిష్ట ఏ ర్పాట్లు చేయడం జరిగిందని, ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా ఎలాంటి సంఘాలు, కమిటీ సభ్యులు బలవంతంగా వసూళ్లకు పాల్పడిన యెడల డయల్ 100 కు తెలియజేయాలని సూచించారు. వినాయక విగ్ర హాల తయారీ దారులు విగ్ర హాల రక్షణ కై 24 గంటల కాపలాను నియమించుకోవాలని, విగ్రహాల రక్షణ చర్యలు తీసు కోవాలని అందరికీ నోటీస్ లు ఇచ్చినట్లు తెలిపారు.

# జనహిత పాదయాత్రకు జన నీరాజనం

## కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సా హం





**ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలు త్వర లో జరగనున్న నేపథ్యంలో కాం గ్రెస్ పార్టీ పశ్చిమ జిల్లాలో పా గా వేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తుంది. గత అసెం బ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో చవి చూసిన చేదు అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పశ్చిమ ఆ దిలాబాద్ జిల్లాలో పట్టు సా ధించే లక్ష్యంతో పావులు కదు పు తోంది. గత అసెంబ్లీ పార్ల మెంట్ ఎన్నికల వరకు జిల్లా ఇన్చార్జి బాధ్యతలు స్వీక రిం చిన మంత్రి సీతక్క అనుకున్న లక్ష్యాలను చేరుకోలేక పోయిం ది. ఘోర పరాభవం చవిచూ సిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్చార్జి మంత్రిని మార్చే సింది. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర పిసిసి కార్యవర్గంలో పశ్చిమ జిల్లాకు అధిక ప్రాధాన్యతను ఇచ్చింది. పశ్చిమ జిల్లాలో ముగ్గురు పి సిసి ప్రధాన కార్యదర్శులను ని యమించి పార్టీని మరింత ప టిష్టపరిచే దిశలో నిమగ్న మై ఉంది. స్థానిక సంస్థల ఎన్నిక ల్లో గెలిపే లక్ష్యంగా అనేక మా ర్పులు చేపట్టింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా జూపల్లి



కృష్ణారావును నియమించి ఇదివరకే ప్రభుత్వం చేపడుతు న్న అభివృద్ధి సంక్షేమ పథకాల పై సమీక్షలు నిర్వహించింది. ప్రభుత్వం చేపడుతున్న అభి వృద్ధి సంక్షేమ, పథకాలను ప్రజలకు వివరిస్తూ మరింత చైతన్య పరచడంలో భాగంగా జనహిత కార్యక్రమాలను ప్రా రంభించింది. బిజెపి కోటలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలనే ఏకైక లక్ష్యంతో ముందుకు వెళుతుంది. ఇందులో భాగంగా ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదివారం నిర్మల్ జిల్లాలో చేపట్టిన జనహిత పాదయాత్రకు ప్రజలు, పార్టీ శ్రేణులు అడుగడుగునా నీరాజనం పలికారు. ఈ జనహిత పాదయాత్రకు ఉమ్మడి జిల్లా నుండి పెద్ద ఎ త్తున కార్యకర్తలను, నాయకు లను తరలించింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని ఖానా పూర్ లో ప్రారంభం మించిన జనహిత కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకు లు నీరాజనం పలికారు. ఖానా పూర్ నియోజకవర్గం సూర్జా పూర్ గ్రామం వద్ద జనహిత కా ర్యక్రమ బృందానికి గజ మాల తో పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు.

పాద యాత్రలో భాగంగా మీనాక్షి నటరాజన్ వెంట టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి ఆ దిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి దినసరి అనుసూయ సీతక్క, టీపీసీసీ ఉపా ధ్యక్షురాలు ఆత్రం సుగుణ క్క, ఖా నాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, పార్టీ శ్రేణులు, ప్రజలు బృందంతో కలిసి నడిచారు. సుర్జాపూర్ గ్రామ శివారు నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు జన హిత పాదయాత్రకు తరలిరా వడంతో రహదారులు కిటకిట లాడాయి. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జిగా నియమితులైన తర్వాత మొదటిసారిగా ఖానా పూర్ నియోజకవర్గానికి సుగుణక్కతో కలిసి పాదయాత్రలో ఆమె వెంట మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ జనహిత పాదయాత్రకు పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు తరలి రావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెల్లు విరు స్తోంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తాచాటుతామన్న భరోసాను ఉమ్మడి జిల్లా నాయకులు రాష్ట్ర పాదయాత్ర బృందానికి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, ఉమ్మడి జిల్లాకు చెందిన ఇందిరా ఫెల్లోషిప్ కోఆర్డినేటర్లు, స భ్యులు తదితరులు పాల్గొన్నా రు.

---

## రైల్వే కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంపై మాజీ కౌన్సిలర్ పిర్సింగుల జైచందర్ ఆగ్రహం



**కాగజ్‌నగర్ రూరల్, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** కాగజ్‌నగర్ పట్టణంలోని కాపువాడ వార్డు నం.06లో రైల్వే అభివృద్ధి పనులు నిర్వాహకుల నిర్లక్ష్యం ప్రజలకు ముప్పుగా మారింది. మున్సిపల్ ప్రధాన రహదారి పై మున్సిపాలిటీ నిధులతో వేసిన కంకర రైల్వే కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల చెరిగిపోయి బురదలో కలిసిపోయింది. రోడ్డు పూర్తిగా చిత్తడిగా మారి, వాహనదారులు కిందపడే స్థితికి చేరుకున్నారు. ఈ తీవ్రమైన సమస్యపై స్పందించిన మాజీ కౌన్సిలర్ పిర్సింగుల జైచందర్, కాలనీవాసులతో కలిసి మున్సిపల్ కమిషనర్ ఏల్పుల రాజేందర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. రైల్వే టెండర్ దక్కించుకున్న సిద్దిపేట కాంట్రాక్టర్ సూపర్వైజర్లు పనులను నిబంధనలు పాటించకుండా అప్రామాణికంగా నిర్వహిస్తున్నారని, దీనివల్ల మున్సిపల్ ఆస్తులకు, ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.



## బడుగు బలహీన ఆదివాసి వనవాసి లోతట్టు ప్రజల అభివృద్ధి ఆకాంక్షగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది

- **రాహుల్ గాంధీ దేశ ప్రధానిగా చేయడమే ధ్యేయంగా పాదయాత్ర**
- **ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్**



**ఖానాపూర్ ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** బడుగు బలహీన వర్గాల ఆదివాసి వనవాసి లభివృద్ధి ద్యేయంగా దేశంలో గరిబి హటావో నెహ్రూ ఇంద్ర గాంధీ బాటలో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ద్యేయంగా మోడల్ తెలంగాణగా అభివృద్ధిగా జనహిత పాదయాత్ర చేపట్టడం జరిగిందని తెలంగాణ ఇంచార్జ్, మీనాక్షి నటరాజన్ అన్నారు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న నిరుపేద మధ్యతరగతి స్థాయిల అభివృద్ధిని కాంక్షిస్తూ రాహుల్ గాంధీ కాశి టు కన్యాకుమారి వరకు పాదయాత్ర చేశారని దేశ్‌కు తోడ్ అన్న విధంగా బిజెపి ప్రయత్నిస్తుంటే దేశ్‌కు జోడో సంకేతంతో దేశాన్ని మిర్చినం కాకుండా కాపాడుతుందని అన్నారు తెలంగాణలో అభివృద్ధి చేసిన పనులను ప్రజలకు తెలిపేందుకే జనహిత పాదయాత్ర టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని అన్నారు దీనికి ఖానాపూర్ పట్టణవాసులు చూపించిన ప్రేమానురాగాలని మర్చిపోలేని మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు సీతక్కతెలంగాణ కాంగ్రేస్ అధ్యక్షలు మహేష్ కుమార్ గౌడ్ మాజీ మంత్రులు వేణుగోపాల చారి ఇంద్రకరణ్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రేఖ శ్యాం నాయక్ నారాయణరావు పటేల్ విట్టల్ రెడ్డి ఇన్చార్జులు శ్యాం నాయక్ కంది శ్రీనివాసరెడ్డి పత్రం సుగుణ సతీష్ రాజేశ్వర్ రాంభూపాల్ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బోజ్జు పటేల్ డిసిసి అధ్యక్షులుశ్రీహరి రావు

---

## నేడు ఆసరా, చేయూత పింఛన్ దారుల మహాగర్జన

- **మందకృష్ణ మాదిగ రాక**
- **ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ**



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 3 (ప్రజాజ్యోతి):** నేడు ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని రెవెన్యూ గార్డెన్ లో మ ధ్యాహ్నం 3 గంటలకు ఆసర, చేయూత పింఛన్ దారుల స న్నాహేక మహా గర్జన సభ ని ర్వహించడం జరిగుతుందని, ఈ సభకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకు లు మందకృష్ణ మాదిగ హాజర వుతున్నారని అన్నారు. అది లాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగులు, వృద్ధులు, వితం తువులు, ఒంటరి మహి ళలు, బీడీ కార్మికులు కండరాల క్షీణత, వ్యాధిగ్రస్తులు ఈ ఒక సభ కు వేలాదిగా తరలివచ్చి పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి ప్రేమ్ రాజ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, వికలాంగుల నాయకులు నాందేవ్, విలాస్, నివర్తి, అంజద్, కిషోర్ పాల్గొన్నారు.